క్లుప్తంగా

అనుమతిలేని విత్తనాలు విక్రయిస్తే షాపులు సీజ్



కోరమాండల్ షాపులో తనిఖీ చేస్తున్న విజిలెన్స్‌అధికారులు

మద్దికెర: ఎరువుల దుకాణాల్లో ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు, ఎరువులు, పరుగుల మందులను విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేస్తామని రాష్ట్ర విజిలెన్స్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం మద్దికెర మండలంలోని షాపుల్లో దాడులు నిర్వహించారు. రికార్డులు, స్టాకును తనిఖీ చేశారు. విజిలెన్స్ అధికారులు వస్తున్నారని తెలిసి కొందరు షాపు యజమానులు తాళాలు వేసి వెళ్లినా పిలిపించి మరీ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. కొందరు లూజు విత్తనాలు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. గుర్తింపు పొందిన కంపెనీ విత్తనాలు, మందులను మాత్రమే విక్రయించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని సూచించారు. స్టాకుకు సంబంధించిన రికార్డులు పక్కాగా ఉంచుకోవాలన్నారు. ఒక షాపులో అనుమతి లేకుండా ఎరువులు విక్రయిస్తున్నారని గుర్తించి విక్రయాలను నిలిపివేయాలని ఆదేశించారు. ఏడీఏ హనుమంతు రావు, ఏఓ రవి, ఏఈఓ భోజరాజు ఉన్నారు.

జవాబుదారీతనంతో అర్జీలకు పరిష్కారం

తుగ్గలి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను జవాబుదారీ తనంతో పరిష్కరించాలని తహసీల్దార్ షర్మిల సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల వినతులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశితగడువులోగా వాటికి పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు.

సమస్యలపై వినతి



తహసీల్దార్ ఈరమ్మకు వినతి పత్రం ఇస్తున్న రైతులు

ఆస్పరి: పెండింగ్‌లో ఉన్న పీఎం కిసాన్ పథకం నగదును రైతుల ఖాతాల్లో జమ చేయాలని, ఉపాధి కూలీలకు వేతనాలు మంజూరు చేయాలని అఖిల భారత రైతు మహా సభ సంఘం తాలూకా కార్యదర్శి మునిస్వామి సోమవారం తహసీల్దార్ ఈరమ్మను కోరారు. అలాగే ఆస్పరి మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి క్రిష్ణమూర్తి, జింకల బారి నుంచి పంటలను రక్షించాలని సీపీఎం మండల కార్యదర్శి హనుమంతు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.

ప్రజల వినతులకు సత్వర పరిష్కారం

మద్దికెర: ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తోందని ఎంపీడీఓ అలివేలమ్మ, తహసీల్దార్ రజాక్‌వలి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఎప్పటికప్పుడు విచారించి పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ మద్దిలేటిస్వామి, హౌసింగ్ ఏఈ ఉమాకాంత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌభాగ్యలక్ష్మి, ఎంఈఓ గోపాల్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులు.. పరిశుభ్రతే మందు



మొలగవల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఆలూరు రూరల్: వర్షా కాలంలో డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పరిశుభ్రతే మందు అని మొలగవల్లి పీహెచ్‌సీ వైద్యుడు శేఖర్ అన్నారు. సోమవారం ఆలూరు మండలం మొలగవల్లిలో పీహెచ్‌సీ సిబ్బంది డెంగీ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. వాతావరణంలో మార్పుల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వర్షపు నీరు నిలిచి ఉండడం, పరిసరాల పరిశుభ్రత లేకపోవడం, తాగునీరు కలుషితం, మురుగు కుంటల్లో దోమలు వృద్ధి చెందడంతో వైరల్ జ్వరాలు వస్తాయన్నారు. ప్రజలు ఇళ్ల చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తీవ్రమైన జ్వరం వస్తే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఎంపీఈహెచ్ఓ అంద్రూస్, వైద్య సిబ్బంది పురుషోత్తం, సుజాత తదితరులు పాల్గొన్నారు.



పత్తికొండ: కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ నారాయణ దాసు, నాగరత్నమ్మ



పత్తికొండంలో..



హాలహర్వి: జోహార్ వైఎస్సార్ అంటూ నినదిస్తున్న నాయకులు



దేవనకొండ: నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హొళగుందలో..

మదినిండా వైఎస్సార్

- ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు
- నివాళులర్పించిన పార్టీ నాయకులు, అభిమానులు
- మిన్నంటిన వైఎస్సార్ అమర్‌రహే నినాదాలు

వెల్దుర్తి(కృష్ణగిరి): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి జయంతిని సోమవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెల్దుర్తి పాతబస్టాండ్ వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పుష్పాంజలి ఘటించారు. జోహార్ వైఎస్సార్.. వైఎస్సార్ అమర్‌రహే నినాదాలతో ఆ పరిసరాలు మార్మోగాయి. కార్యక్రమంలో కృష్ణగిరి ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, వెల్దుర్తి మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి, వెల్దుర్తి జెడ్పీటీసీ సభ్యుడు సుంకన్న, మాజీ సభ్యుడు సమీర్‌కుమార్ రెడ్డి, సర్పంచ్ ముత్యాల శైలజ, పత్తికొండ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కటారుకొండ మాధవరావు, పట్టణ కన్వీనర్ వెంకట్‌నాయుడు, బొమ్మన పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

మహానేత ‘వైఎస్సార్’

పత్తికొండటౌన్: పరిపాలనలో తనదైన ముద్ర వేసుకుని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కొలువైన మహానేత వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకురాలు ఎస్.నాగరత్నమ్మ, పత్తికొండ ఎంపీపీ ఎం.నారాయణదాసు అన్నారు. పత్తికొండ పోస్టాఫీసు ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అన్నివర్గాల సంక్షేమం కోసం పాటుపడిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన హయాంలో అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్, జలయజ్ఞం ప్రాజెక్టులు, 108 అంబులెన్స్ తదితర సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. సర్పంచ్ కొమ్ముదీపిక, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగడు, మండల కన్వీనర్ కారం నాగరాజు, బీసీ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, భాస్కర్‌నాయక్, సర్పంచ్‌లు శ్రీరాములు, అంజినయ్య, ప్రభాకర్‌రెడ్డి, కేశవరెడ్డి, పార్టీ నాయకులు పల్లెప్రతాప్‌రెడ్డి, లలితా రామచంద్ర, నాగరాజు, మస్తాన్‌వలి, పాలబాషా, మేకలరామాంజిని, సుంకన్న, వెంకటేశ్వరరెడ్డి, లింగన్న, రంగన్న, హుసేన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

చిప్పగిరి: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జుటూరు మారయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. పార్టీ నాయకులు సత్తిరెడ్డి, శ్రీరాములు, లోకనాథ్, సర్వర్‌ఖాన్, సుంకన్న, మల్లికార్జున, ధర్మేంద్ర, సూరి, చిన్న హనుమంతు, పెద్దయ్య, అంజి పాల్గొన్నారు.

ఆస్పరి: మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బుసినె వెంకటేష్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, నాయకులు వెంకటేష్, రాఘవేంద్ర, గోవర్ధన, పెద్దయ్య, సంకుర రామాంజనేయులు, ప్రకాష్, బసవరాజు, రాధాక్రిష్ణ, హరిక్రిష్ణ, ఆశోక్, రాజన్న గౌడ్, శివ, లక్ష్మన్న, వేణుగోపాల్, మహానంది, శివారెడ్డి, రంగన్న, ఉసేని, ఓంకార్‌రెడ్డి, వీరన్న, చంద్ర, తిమ్మప్ప, మోహన్, నాగన్న పాల్గొన్నారు.

హాలహర్వి: వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి, కో-కన్వీనర్ మల్లికార్జున పార్టీ నాయకులతో కలిసి హాలహర్విలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు తిప్పారెడ్డి, శ్రీనివాసులు, గంగాధర, రామిరెడ్డి, రామకృష్ణ, బాపురం కృష్ణ, గోపాల్, బాబు, దరాగప్ప, సుంకన్న, గంగాధర్‌గౌడ్, పల్లి రవి, దిబ్బలింగ, అర్జున, శివరాజుగౌడ్, చాకిబండ సర్పంచ్ ఓబులపతి, నాగ పాల్గొన్నారు.

దేవనకొండ: మండలంలో జెడ్పీటీసీ రామకృష్ణ, జేసీఎస్ కో-ఆర్డినేటర్ తెర్నెకల్ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, నాయకులు వెంటకేష్, రాజారెడ్డి, ఉమాంబ, నిజాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దికెర: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నదాతలకు అండగా నిలిచి రైతు బాంధవుడిగా పేరు గాంచారని జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ అనితాయాదవ్ అన్నారు. మండలంలోని మద్దికెర, ఎం.అగ్రహారం, పెరవలి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటేశులు, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ, సర్పంచ్‌లు సుహాసిని, విజయుడు, మల్లికార్జున, ఉప సర్పంచ్‌లు ప్రమీలమ్మ, గోపాల్, నాయకులు శాంతన్న, మల్లికార్జున, శ్రీనివాసులు, ఆర్.వెంకటేశ్వర్లు, సుధాకర్, భద్రయ్య, కృష్ణ, కాజావలి, శివప్ప, రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి: సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని జెడ్పీటీసీ సభ్యుడు పులికొండనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు నాగేష్ అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినదించారు. నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, భాస్కరరెడ్డి, రాచప్ప, నాగభూషణరెడ్డి, మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, హనుమంతు, అమరనాథరెడ్డి, నారాయణనాయక్, చాంద్‌బాషా, నాగప్ప, సుధాకరరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, ఈశ్వరరెడ్డి, రాజు, రఘురామిరెడ్డి, హనుమంతరెడ్డి, వెంకట రామిరెడ్డి, సోమశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షఫివుల్లా ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని.. ఆయన చేసిన మేలు ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. నాయకులు ఎస్కే గిరి, కోగిలతోట శేషప్ప, రవిస్వామి, హనుమప్ప, రామకృష్ణ, పెద్యాట నాగప్ప, ఆటో మల్లి, ముదుకప్ప, మజ్జిగ సిద్ధయ్య, బశే బాషా, నాగరాజు, మహమ్మద్, తిమ్మప్ప, రఫీక్, ఈరన్న, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.



వెల్దుర్తి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



తుగ్గలి: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

పత్తికొండటౌన్: సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో కొలువైన జననేత రాజన్న అని వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి అన్నారు. పోచిమిరెడ్డి సేవాదళ్ ఆధ్వర్యంలో స్థానిక చక్రాళ్లరోడ్డు క్రాస్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. అనంతరం కొత్తపేటలోని సేవాదళ్ కార్యాలయంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. కుట్టు శిక్షణా కేంద్రంలో టైలరింగ్ నేర్చుకున్న 10 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. వైఎస్సార్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు అనిత, సరోజ, వార్డు సభ్యులు సావిత్రి, నాగరాజు, సేవాదళ్ నాయకులు గోవిందరాజు, కోటేశ్వరరావు, బారిక బసన్న, ముని పాల్గొన్నారు.



పత్తికొండ: మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న మురళీధర్‌రెడ్డి

రోగులకు పండ్లు పంపిణీ

ఆలూరు: వైఎస్సార్‌సీపీ నాయకులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కర్నూల్-బళ్లారి రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూజల మాలలు వేశారు. ఎంపీపీ రంగమ్మ, ఎంపీటీసీ సభ్యుడు దేవరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈరన్న, మండల కో-కన్వీనర్ వీరేష్, నాయకులు బీసీ మాదన్న, రామాంజనేయులు పాల్గొన్నారు.



ఆలూరు: నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు



చిప్పగిరి: జయంతి వేడుకల్లో పార్టీ నాయకులు



ఆస్పరిలో..



మద్దికెరలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మద్దికెరలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



మద్దికెర: ఎం.అగ్రహారంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు

దోమల నివారణతో వ్యాధులు దూరం

హొళగుంద: దోమల కారణంగా డెంగీ, ఇతర ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతాయని.. వాటి నివారణతో వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని హొళగుంద పీహెచ్‌సీ డాక్టర్ న్యూటన్ అన్నారు. సోమవారం హొళగుందలో డెంగీ వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా వైద్య సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెంది డెంగీ ఇతర వ్యాధులకు కారణమవుతాయని తెలిపారు.. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వేపాకు పొగ వేసుకోవడం, దోమ తెరలు వినియోగించడం వంటి జాగ్రత్తలు పాటిస్తే డెంగీ బారిన పడకుండా ఉంటామన్నారు. పీహెచ్ఎన్ విశ్రాంతమ్మ, ఎంపీహెచ్ఈఓ రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

కప్పట్రాళ్ల విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలి

దేవనకొండ: కప్పట్రాళ్ల విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరాలని గ్రామాన్ని దత్తత తీసుకున్న ఐపీఎస్ అధికారి ఆకె రవికృష్ణ అన్నారు. సోమవారం స్థానిక జెడ్పీ పాఠశాల విద్యార్థులతో వర్చువల్‌గా మాట్లాడారు. 2024లో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు హెచ్‌ఎంతో బహుమతులను అందజేయించారు. కె.ఈరన్న అనే విద్యార్థి మొదటిస్థానంలో నిలవగా రూ.5 వేలు, రెండోస్థానంలో నిలిచిన కె.మహేష్, బి.అరుణాచలం ఇద్దరికీ రూ.2500 చొప్పున అందించారు. ప్రతిఒక్కరూ బాగా చదివి ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలన్నారు. కప్పట్రాళ్ల గ్రామ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. హెచ్‌ఎం రామరాజు, ప్రోగ్రాం మేనేజర్ బి.నారాయణ, రైతు సంఘం అధ్యక్షులు రాజు, సీఆర్పీ గంగన్న, చింతమాను రవికుమార్, కొలుట్లయ్య పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

పత్తికొండటౌన్: పట్టణంలోని పాతపేటలో ఉన్న శ్రీరామ ఆగ్రో ట్రేడర్స్ దుకాణాన్ని సోమవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, కమిషనర్ అండ్ డైరెక్టరేట్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. విజిలెన్స్ డీఈ చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయశాఖ ఏడీ హనుమంతరావు, పత్తికొండ ఏడీఏ విజయమోహన్, ఏఓ వెంకటరాముడు ఆధ్వర్యంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల స్టాకును పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన రూ.3,73,000 విలువైన 269 కిలోల టమాట, మిరప విత్తనాలను సీజ్ చేశారు. నాణ్యత లేని ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అమ్మకాలు జరిపినట్లు విచారణలో తేలితే వ్యాపారుల లైసెన్సులు శాశ్వతంగా రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే విచారణ చేస్తామని, తప్పు చేసే వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

ఫీజు రాయితీ కల్పించాలని వినతి

హాలహర్వి: మండలంలో అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో 60 శాతం ఫీజు రాయితీ కల్పించాలని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) కర్నూలు జిల్లా జాయింట్ సెక్రటరీ మల్లికార్జున, మండలాధ్యక్షుడు ఉమాపతి, ఉపాధ్యక్షుడు పచ్చారపల్లి జనార్దన్ కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ బ్యాల, ఎంపీడీఓ కార్యాలయంలో ఈఓపీఆర్డీ మల్లికార్జున, ఎంఈఓ ఈరన్నలకు వినతి పత్రాలను అందజేశారు. జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు తమ పిల్లలను చదివించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. జర్నలిస్టులు పుల్లయ్యశెట్టి, వీరేష్, జాన్, సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

ప్రతిపక్ష నేతలపై దాడులు తగవు

- పార్టీ నాయకులకు అండగా ఉంటాం
- మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వెల్దుర్తి(కృష్ణగిరి): కూటమి అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులకు పాల్పడడం, విగ్రహాలు, శిలాఫలకాలను ధ్వంసం చేయడం తగదని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. వెల్దుర్తిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జూన్ 4వ తేదీ ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుంచి వెల్దుర్తి, కృష్ణగిరి మండలాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. మంచి పనులు చేసి ప్రజల మన్ననలు పొందాలే గాని ఇలా దాడులు చేయడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. దాడులపై సీఎం చంద్రబాబు జోక్యం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు తీసినా ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలకు ప్రజలు ఆకర్షితులై ఆయనవైపు మొగ్గు చూపారని తెలిపారు. హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని.. తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. త్వరలో మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కృష్ణగిరి ఎంపీపీ కంగాటి వెంకటరామిరెడ్డి, వెల్దుర్తి జెడ్పీటీసీ సభ్యుడు సుంకన్న, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సమీర్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి, పట్టణ కన్వీనర్ వెంకటనాయుడు, సర్పంచ్ ముత్యాల శైలజ, నాయకులు కటారుకొండ మాధవరావు, శ్రీరాంరెడ్డి, కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, బొమ్మన పెద్దిరెడ్డి, శరభారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ పరామర్శ

పత్తికొండ రూరల్: పత్తికొండ జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రమేష్ హోటల్ శ్రీనివాసులును సోమవారం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పరామర్శించారు. కొంత కాలంగా శ్రీనివాసులు ఎడమకాలుకు ఇన్ఫెక్షన్ సోకి చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎంపీ ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కురువ సంఘం నాయకులు ఆయన్ను శాలువా, పూలమాలలతో సత్కరించారు.

వర్షం.. రైతుల హర్షం

దేవనకొండ: కొద్ది రోజులుగా చినుకు జాడ లేక ఆకాశం వైపు ఎదురుచూస్తున్న రైతన్నలను వరుణుడు కరుణించాడు. దేవనకొండ మండలంలో సోమవారం కురిసిన కొద్దిపాటి వర్షంతో పంటలకు ప్రాణం పోసినట్లు అయ్యింది. రైతులు ఈ ఖరీఫ్‌లో ముందస్తు వర్షాలు కురవడంతో పత్తి, గోరుచిక్కుడు, వేరుశనగ తదితర పంటలు వేశారు. సుమారు నెల తర్వాత వర్షం రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక తమ పంటల ఎదుగుదలకు డోకా లేదని సంబర పడుతున్నారు.

నివాళి



నివాళులర్పిస్తున్న తెర్నెకల్ సురేందర్‌రెడ్డి

దేవనకొండ: మండలంలోని తువ్వదొడ్డి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు మోహన్‌రెడ్డి తల్లి సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్, కర్నూలు జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్ తెర్నెకల్ సురేందర్‌రెడ్డి గ్రామానికి చేరుకున్నారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, హంపిరెడ్డి, నిజాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాజారెడ్డి, రంగారెడ్డి ఉన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన కంటైనర్

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి సమీపంలోని నార్లాపురం స్టేజీ సమీపంలో జాతీయ రహదారి-44పై సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఇటుకల లోడుతో కర్నూలు వైపు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి కంటైనర్ ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ రహదారిపై బోల్తా పడడంతో ఇటుకలన్నీ రహదారిపై చెల్లాచెదురుగా పడిపోయాయి. కంటైనర్ సైతం డివైడర్‌పైకి ఎక్కింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. ట్రాఫిక్‌కు అంతరాతం ఏర్పడడంతో హైవే పెట్రోలింగ్ పోలీసులు ట్రాఫిక్‌ను చక్కదిద్దారు.



నార్లాపురంలో బోల్తా పడిన ఇటుకల ట్రాక్టర్